# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 55 | పేజీలు: 4 | వెల: 4/- | సోమవారం ● 16, సెప్టెంబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఢిల్లీ సీఎం అతిషి?

ఢిల్లీ,న్యూఢిల్లీ, సెప్టెంబరు 15,(నమస్తే ఉదయం): ఆమ్ ఆద్మీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు అత్యంత నమ్మకమైన వ్యక్తి, కేబినెట్లో 11 మంత్రిత్వ శాఖలు ఉన్న మంత్రి అతిషి పేరును ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2013 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ గెలుపు.. పార్టీ మేనిఫెస్టో రూపకల్పనలో అతిషి కీలకంగా వ్యవహరించారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు కేజ్రీవాల్ ప్రకటించారు. రెండు రోజుల్లో ముఖ్య మంత్రి అభ్యర్థిని నిర్ణయిస్తామని ఆయన పేర్కొన్నారు.





## రాహుల్‌ను ప్రధాని చేసినప్పుడే
# ఫైనల్స్ గెలిచినట్లు

- మహేష్ గౌడ్ సౌమ్యుడు అనుకోవద్దు.. నేను ఆయన వెనకాలే ఉన్నా.
- రాబోయే పంట నుంచి సన్న వడ్లకు రూ.500 బోనస్
- రాజీనామా చేస్తానని చెప్పిన సన్నాసి హరీష్ ఇప్పుడు ఎక్కడ దాక్కున్నాడు?
- మా మంచి తనాన్ని చేతకానితనంగా తీసుకుంటే వీపు చింతపండే.
- టీజీ పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ పదవీ ప్రమాణ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం): మహేష్‌గౌడ్ తెలంగాణ పీసీసీ అధ్యక్షుడుగా పదవీబాధ్యతలు చేపట్టడం మనందరికీ ఆనంద దాయకం. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని సోనియమ్మ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నారు. 27 జూన్ 2021న నన్ను టీపీసీసీ అధ్యక్షుడుగా నియమించారు. 7 జూలై 2021న నేను బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లా.

ఇంద్రవెల్లి నుంచి సమరశంఖం పూరించి, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చాము. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రూ. 2లక్షల రైతు రుణమాఫీ చేసాం. రూ. 18వేల కోట్లు, 23 లక్షల రైతుల ఖాతాల్లో వేసి...వ్యవసాయం పండగ అని నిరూపించాం. ఇదీ కాంగ్రెస్ పార్టీ నిబద్ధత.

సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలనే నినాదంతో ఒకవైపు నేను, మరో వైపు భట్టి విక్రమార్క పల్లె పల్లెనా పాదయాత్ర చేసాం.ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ,మొదటి రెండు గ్యారెంటీలను అమలు చేసాం. ఇప్పటి వరకు 85కోట్ల మంది ఆడబిడ్డలు, ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణం చేశారు..రాజీవ్ ఆరోగ్యశ్రీని 10లక్షలకు పెంచి పేదలకు వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టాం. 200 యూనిట్ల ఉచిత

మిగతా.. 2లో

# జమిలి ఈ టర్మ్‌లోనే!

## ఒక దేశం-ఒకే ఎన్నికకు అన్ని పార్టీల మద్దతుపై మోదీ సర్కారు ఆశాభావం

- ఎన్డీయే పక్షాల మధ్య సమన్వయం భేష్
- ఈ బంధం ఐదేళ్లూ కొనసాగుతుంది!
- త్వరలోనే జనాభా లెక్కల సేకరణ
- కులగణనపై ఇంకా నిర్ణయించలేదు
- కేంద్ర ప్రభుత్వ వర్గాల వెల్లడి



న్యూఢిల్లీ, సెప్టెంబరు 15,(నమస్తే ఉదయం): లోక్‌సభలో బీజేపీకి సొంతగా సంపూర్ణ మెజారిటీ లేనప్పటికీ జమిలి ఎన్నికలు నిర్వహించాలని గట్టి పట్టుదలగా ఉంది. 'ఒక దేశం-ఒకే ఎన్నిక'కు పార్టీలకతీతంగా మద్దతు లభిస్తుందని మోదీ సర్కారు ఆశాభావంతో ఉంది. మోదీ సారథ్యంలోని ప్రభుత్వం మూడోసారి అధికార పగ్గాలు చేపట్టి వంద రోజులు పూర్తవుతోందని.. పాలక కూటమిలో సమన్వయం అద్భుతంగా ఉందని.. ఈ బంధం ఐదేళ్లూ పటిష్ఠంగా కొనసాగుతుందని గట్టిగా భావిస్తోందని పేరు చెప్పడానికి ఇష్టపడని ప్రభుత్వ వర్గాలు ఆదివారం తెలిపాయి. 'జమిలి ఎన్నికలు ఈ టర్మ్‌లోనే అమలవుతాయి. వాస్తవ రూపం దాల్చబోతోంది' అని వెల్లడించాయి. లోక్‌సభ ఎన్నికలకు బీజేపీ విడుదల చేసిన మేనిఫెస్టోలో జమిలి ఎన్నికల హామీ కూడా ఉంది. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు సమాంతరంగా ఒకేసారి ఎన్నికలు జరపాలని.. ఇవి పూర్తయిన వంద రోజుల వ్యవధిలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలంటూ.. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సారథ్యంలోని అత్యున్నత స్థాయి కమిటీ ఇప్పటికే సిఫారసు చేసింది. జాతీయ లా కమిషన్ కూడా 2029 నుంచి లోక్‌సభ, అసెంబ్లీలు, పంచాయతీలు/మున్సిపాలిటీలకు ఒకే దఫా ఎన్నికలు జరపాలని.. ఒకవేళ త్రిశంకు సభ ఏర్పడితే లేదా అవిశ్వాస తీర్మానంలో ప్రభుత్వాలు ఓడిపోతే ఐక్య ప్రభుత్వాలు ఏర్పాటుచేయాలన్న నిబంధనతో విడిగా ఓ నివేదిక సమర్పించే అవకాశం ఉంది. తన సిఫారసుల అమలుకు ప్రత్యేక గ్రూపు ఏర్పాటు చేయాలని కోవింద్ కమిటీ ప్రతిపాదించింది. అలాగే జమిలి ఎన్నికలకు 18 రాజ్యాంగ సవరణలను సూచించింది. వీటిలో ఎక్కువ సవరణలకు రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం అక్కర్లేదని వివరించింది.

### 'కులం' కాలమ్ ఉంటుందా?

జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానుంది. అయితే కులాలవారీగా జనగణన చేపట్టడంపై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. సదరు డాక్యుమెంటుపై 'కులం' కాలమ్ పెట్టాలా.. అక్కర్లేదా అన్న దానిపై నిర్ణయం తీసుకోవలసి ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు, కొన్ని ఎన్డీయే పార్టీలు కూడా కులగణన చేపట్టాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. జనాభా లెక్కలు వెల్లడైన తర్వాత చట్టసభల నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ జరుగుతుంది. ఇది పూర్తికాగానే లోక్‌సభ, అసెంబ్లీల్లో మహిళలకు మూడో వంతు సీట్ల కేటాయింపు అమల్లోకి వస్తుంది. కాగా, ప్రభుత్వ ఎన్యుమరేటర్ల ద్వారా కాకుండా తమంత తాము జనగణన దరఖాస్తును నింపాలనుకునే పౌరులు ఎన్‌పీఆర్‌లో రిజిస్టర్ చేసుకోవచ్చు. ఇదిలా ఉండగా, రెండేళ్లలో దేశంలో నక్సలిజం పూర్తిగా కనుమరుగ వుతుందని కేంద్ర వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## ప్రజాస్వామ్య సౌధంపై బుల్డోజర్లు: ఖర్గే



న్యూఢిల్లీ, సెప్టెంబరు 15,(నమస్తే ఉదయం): ప్రజాస్వామ్య సౌధాన్ని నాశనం చేసేందుకు, బుల్డోజర్ల తరహాలో వ్యవస్థలను కూల్చివేసేందుకు గత పదేళ్లుగా వ్యూహాత్మక ప్రయత్నాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఆరోపించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగాన్ని కాపాడుకునేం దుకు మరింత అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆయన ట్వీట్ చేశారు. రాజ్యాంగ నిర్మాతలు ఎంతో శ్రమపడి నిర్మించిన వ్యవస్థలను ధ్వంసం చేయకుండా దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు ఈ ఏడాది తీర్పు ఇచ్చారని గుర్తుచేశారు. అందువల్ల 2024ను కీలక మలుపు తిరిగిన సంవత్సరంగా గుర్తుంచుకోవాలని అభిప్రాయపడ్డారు.


## దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ తండ్రి స్వర్గీయ తండ్రి జి. కృష్ణారెడ్డికి నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి



ఎమ్మెల్యే జిఎంఆర్‌ను పరామర్శిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

దేవరకద్ర, సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం): దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూదన్ రెడ్డి తండ్రి స్వర్గీయ జి. కృష్ణారెడ్డి దశదిన కర్మ కార్యక్రమానికి సీఎం ఏ రేవంత్ రెడ్డి విచ్చేసి స్వర్గీయ కృష్ణా రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

ఆదివారం దేవరకథ నియోజకవర్గంలోని చిన్నచింతకుంట మండలం ధమగ్నాపూర్ లో ఎమ్మెల్యే జిఎంఆర్ స్వగృహంలో జరిగిన స్వర్గీయ కృష్ణారెడ్డి దశదిన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరై నివాళు లర్పించి, జియంఆర్ , కుటుంబ సభ్యులను పరామర్శించారు.



జిఎంఆర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి



దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ తండ్రి స్వర్గీయ కృష్ణారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలు కట్టిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి , మంత్రులు, ఎమ్మెల్యేలు

ఎమ్మెల్యే జిఎంఆర్‌ను పరామర్శించిన వారిలో ప్రభుత్వ ప్రధాన సలహాదారు నరేందర్ రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి , ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎంపీ శ్రీ. మల్లురవి, మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు అనిరుద్ రెడ్డి, శంకర్, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి,

అచ్చంపేట్ ఎమ్మెల్యే వంశీ కృష్ణ , వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ,ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీ చంద్ రెడ్డి , మాజీ జడ్పీ చైర్ పర్సన్, గద్వాల జిల్లా కాంగ్రెస్ నాయకురాలు సరితా తిరుపతయ్య , మక్తల్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు నష్టం 10,300 కోట్లు

- ఖమ్మం, సూర్యాపేట జిల్లాలో భారీ నష్టం
- గండ్లు పడిన చెరువుల పునరుద్ధరణకు నిధులు మంజూరు
- కోదాడ, హుజుర్నగర్ నియోజకవర్గాలలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన
- భారీ వర్షాలతో గండ్లు పడిన సాగర్ ఎడమ కాలువకు జరుగుతున్న మరమ్మతుల పరిశీలన

హైదరాబాద్, సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం): ఇది ప్రకృతి వైపరీత్యం. ఈ విపత్తుకు రాష్ట్రానికి జరిగిన నష్టం 10,300 కోట్లు. కేంద్ర ప్రభుత్వ సహాయం కోరినాము. జరిగిన నష్టం వివరాలను కేంద్రానికి నివేదించినాం. కేంద్రం సహాయం కోసం ఎదురు చూడకుండా నష్ట నివారణ చర్యలు చేపట్టినాం. విపత్తు సంభవించిన రోజు నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలతో సహా అందరం క్షేత్ర స్థాయిలో



పర్యవేక్షిస్తున్నారు. భారీ నుండి అతి భారీగా కురిసిన వర్షాలతో ఖమ్మం,సూర్యాపేట జిల్లాలోని కోదాడ హుజూర్నగర్ ప్రాంతాలలో భారీ నష్టం సంభవించింది. కాగిత రామచంద్రాపురం వద్ద గండి పడిన సాగర్ ఎడమ కాలువాను నెల రోజుల్లో పునరుద్దరిస్తాం. రేయింబవళ్లు పని చేసేందుకు ఏజెన్సీ ముందుకు వచ్చింది. ఇది అత్యయక పరిస్థితిగా గుర్తించినందుకే పనులు వేగవంతం చేస్తున్నాం. రాత్రుళ్ళు పనులకు ఆటంకం ఏర్పడకుండా ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేశాం. సంఘటన జరిగాక ఇక్కడికి నేను రావడం ఇది రెండోసారి. వారంలోపు ఈ కాలువలో నీళ్లు పారుతాయి.

రైతాంగం నష్టపోకూడదు అన్నదే ప్రభుత్వ సంకల్పం. పంట నష్టం జరగకూడదన్న భావం తోటే స్వయంగా పరిశీలన. రాష్ట్ర వ్యాప్తంగా 773 చోట్ల చెరువులు కాలువలకు గండ్లు. కొన్ని చోట్ల పంప్ హౌజ్‌లు ముంపునకు గురయ్యాయి. గండ్లు పడిన చెరువుల పునరుద్ధరణకు నిధులు మంజూరు చేస్తాం. హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలో బురుగ్గడ్డ నల్లచెరువు,చౌటపల్లి చెరువు, నాగులచెరువులతో పాటు కోదాడ నియోజకవర్గంలోని నారాయణ పురం చెరువులను పునరిద్ధరిస్తాం.కోదాడ నియోజక వర్గ పరిధిలోని ఆర్లగూడెం గ్రామములోని రెడ్లకుంట మేజర్, హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని ముక్త్యాల బ్రాంచ్ మేజర్ కెనాల్‌ల పునరుద్ధరణ పనులను వేగవంతం చేస్తాం. ఇళ్లు కూలిపోయిన వారికీ ఇందిరమ్మ ఇళ్ళు నిర్మిస్తాం. వరదల్లో ప్రాణ నష్టం జరిగిన కుటుంబాలకు ఐదు లక్షల పరిహారం మంజూరు చేస్తాం.

## రజాకార్లందరూ ముస్లింలే..
# కానీ ముస్లింలందరూ రజాకార్లు కారు

- సెప్టెంబరు 17 ముమ్మాటికీ తెలంగాణ విమోచన దినమే
- ప్రజాపాలన పేరుతో ప్రజలను మాయచేయొద్దు
- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు



హైదరాబాద్, సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం): సెప్టెంబరు 17 ముమ్మాటికీ తెలంగాణ విమోచన దినమే. కానీ, ప్రజాపాలన పేరుతో ప్రజలను మాయ చేయొద్దు. భారతదేశానికి ఆగస్టు 15 1947న స్వాతంత్ర్యం వస్తే తర్వాత 13 నెలల తర్వాత 1948 సెప్టెంబర్ 17న నిరంకుశ నిజాం పాలన అంతమై తెలంగాణ స్వేచ్ఛ పొందింది.తెలంగాణ రాష్ట్రం విముక్తి చెంది భారతదేశంలో విముక్తి పొందింది. నాటి పోరాటంలో అమరవీరులను స్మరించుకుని, భావి తరాలకు రజాకార్ల అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరుల త్యాగాలను స్మరించుకోవాలని వివిధ రాజకీయ పార్టీలు నిర్ణయిచుకున్నాయి.

తెలంగాణ విమోచన దినోత్సవం జరపాలని బిజెపి అనేక పోరాటాలు చేసింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి అధికారికంగా విమోచన దినాన్ని నిర్వహించాలని కోరింది. అయితే, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రెండుసార్లు సెప్టెంబరు 17ను "జాతీయ సమైక్యతా దినంగా" రెండు సంవత్సరాలు నిర్వహించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ 17 సెప్టెంబరును 'ప్రజాపాలన దినోత్సవంగా' నిర్వహించాలని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్ర ప్రభుత్వం "ప్రజాపాలన" అని ఉత్సవాలను నిర్వహించడం రాజ్యాంగబద్ధమైనది కాదని భావిస్తున్నాం. ఇప్పటికే మహారాష్ట్ర- కర్ణాటక

మిగతా.. 2లో





# ఉత్కంఠగా వేలం పాటలు.. పోటీపడి దక్కించుకున్న భక్తులు

## రూ.2.20 లక్షలకు వేలం పాటలో లడ్డుని దక్కించుకున్న సంకూరి జయప్రకాష్..

## రూ.5.11 లక్షలకు లడ్డుని దక్కించుకున్న స్థానిక వ్యాపారవేత అభిమన్యు బారిక్..

### రూ.1.90 లక్షలకు తోకల అక్షిత్ రెడ్డి దక్కించుకున్నారు..

### రూ.1.30 లక్షలకు లడ్డూను వేలం పాటలో గౌతమ్ రెడ్డి కైవసం..

### రూ.3.05 లక్షలకు వేలంపాటలో లక్ష్మీగూడ రజక సంఘం కైవసం..

### రూ.85 వేలకు ఆడికే కౌశిక్ పోటీపడి సొంతం చేసుకున్నాడు..

**రాజేంద్రనగర్ సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం):** ఆవిఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడి ప్రసాదం అంటే భక్తులకు పరమ పవిత్రం.ఆ లడ్డూ తింటే వినాయకుడి కరుణ కటాక్షాలు లభిస్తాయని నమ్మకం.అందుకే నవరాత్రులపాటు పూజలందుకున్న గణేశుడి చేతిలోని లడ్డూను దక్కించుకునేందుకు భక్తులు పోటీ పడుతారు. నిమజ్జనం రోజు వేలం పాడి మరి చేజిక్కించుకుంటారు.ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా పలువురు భక్తులు వేలం పాటలో లడ్డూను దక్కించుకున్నారు.

### గణేష్ నగర్‌లో...

మైలార్ దేవులపల్లి డివిజన్ కాటేదాన్ గణేష్ నగర్ శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో కొలువు దిరిన గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.తొమ్మిదవ రోజుల పాటు భక్తుల నుంచి విశేష పూజలందుకున్న గణనాథుడిని భక్తుల కోలాహలం వద్ద నిమజ్జనం చేసారు.గణేష్ లడ్డూ వేలం పాటలో గణపతి లడ్డుని పద్మశాలిపురంకు చెందిన స్థానిక వ్యాపారి సంకూరి జయప్రకాష్ రూ.2.20 లక్షలకు వేలం పాటలో దక్కించుకున్నారు.ఈ లడ్డూ వేలం పాటలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పాల్గొని జయప్రకాష్ ను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచంలోనే ఎంత గొప్పవని మన సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేసే విధంగా ఉత్సవాలు నిర్వహించాలన్నారు.

### కాటేదాన్‌లో...

కాటేదాన్ హనుమాన్ దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని లడ్డూ వేలం వేయగా రూ.5.11 లక్షలకు స్థానిక వ్యాపారవేత అభిమన్యు బారిక్ లడ్డూను వేలంపాటలో దక్కించుకున్నారు.కాటేదాన్ గణేష్ నగర్ లో శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుదీరిన విగ్నేశ్వరుని చేతిలోని తొమ్మిది రోజులు పూజలు అందుకున్న లడ్డు వేలం పాటలో రూ45.600 వేలకు స్థానికుడు తాటిపాముల శ్రీనివాస్ గౌడ్ పోటీపడి వేలం పాటలో సొంతం చేసుకున్నారు.

### అత్తాపూర్‌లో...

నగర ప్రాంతాలలో లడ్డు వేలం పాటలు ఊపందుదుకున్నాయి.ఇంకా రెండు రోజుల్లో గణేష్ ఉత్సవాలు ముగియనున్న క్రమంలో వేలం పాటల జోరు పెరిగింది.కొన్నిచోట్ల లక్షల రూపాయలు,కొన్ని ప్రాంతాల్లో వేల రూపాయల్లో గణేష్ లడ్డూ పలుకుతుంది. రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ లక్ష్మీరామ్ హారాన్ అపార్ట్మెంట్లో పూజలందుకున్న గణనాథుడి వద్ద ఉంచిన లడ్డూను వేలం పాటలో రూ.1.30 లక్షలకు పలికింది. అపార్ట్మెంట్ నివాసి గౌతమ్ రెడ్డి లడ్డూను వేలంపాటలో దక్కించుకున్నారు.

### లక్ష్మీగూడలో...


లక్ష్మీగూడ బస్తీలోని కృషి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండపంలో నెలకొల్పిన విగ్నేశ్వరుని లడ్డూ వేలం వేయగా రూ.85 వేలకు ఆడికే కౌశిక్ పోటీపడి దక్కించుకున్నారు.లక్ష్మీగూడ హనుమాన్ దేవాలయం ఆవరణలో శ్రీరామ భక్త భజన మండలి ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాధుని లడ్డును రూ.3.05 లక్షలకు వేలంపాటలో లక్ష్మీగూడ రజక సంఘం కమిటీ పోటీపడి దక్కించుకున్నారు.

### మైలార్ దేవులపల్లిలో...

మైలార్ దేవులపల్లి హనుమాన్ దేవాలయములో
బలరామకృష్ణ భక్త భజనమండలి ఆధ్వర్యంలో నెలకొల్పిన భారీ వినాయకుడి వద్ద లడ్డూను వేలం వేయగా రూ.1.90 లక్షలకు తోకల అక్షిత్ రెడ్డి దక్కించుకున్నారు.









## రాహుల్‌ను ప్రధాని చేసినప్పుడే

# ఫైనల్స్ గెలిచినట్లు

**(మొదటి పేజీ తరువాయి)**

విద్యుత్ అందిస్తూ పేదల ఇండ్లల్లో వెలుగులు నింపుతున్నాం.

రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించి ఆడబిడ్డలను ఆదుకుంటున్నాం.ఇచ్చిన మాట ప్రకారం పంద్రాగస్టులోగా రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతుల కళ్లలో ఆనందం చూశాం. పంద్రాగస్టులోగా రూ.2లక్షల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని హరీష్ రావు సవాల్ విసిరారు. రాజీనామా చేస్తానని చెప్పిన ఆ సన్నాసి ఇప్పుడు ఎక్కడ దాక్కున్నాడు..?

రాబోయే పంట నుంచి సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తాం. కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు ఊడగొడితే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని పాదయాత్రలో చెప్పాం.వాళ్ల ఉద్యోగాలు ఊడగొట్టిన మూడు నెలల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చాం. మరిన్ని ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. నిరుద్యోగులకు నైపుణ్యం అందించేందుకు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిది.

వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం దీక్ష పూనింది. త్వరలో తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం. 2028లో ఒలింపిక్స్ లో దేశం తరపున బంగారు పథకాలు సాధించే బాధ్యత తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటుంది. హైదరాబాద్ ను విశ్వనగరంగా మార్చే దిశగా ప్రయత్నం చేస్తున్నాం. ముచ్చెర్లలో ఫోర్త్ సిటీ.. ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తాం. ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను జోడెద్దుల్లా ముందుకు తీసుకెళ్లాలి.

ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలంటే, పూర్తి సమయాన్ని కేటాయించే పార్టీ అధ్యక్షుడు ఉండాలని అధిష్టానాన్ని కోరాం. మొన్నటి ఎన్నికల్లో గెలుపు సెమీ ఫైనల్స్ మాత్రమే.2029 లో ఫైనల్స్ ఉన్నాయి.ఢిల్లీలో ఎర్రకోటపై మువ్వన్నెల జెండా ఎగరేసి రాహుల్ ను ప్రధాని చేసినప్పుడే ఫైనల్స్ గెలిచినట్లు. రాష్ట్రంలో పదేళ్లు కాంగ్రెస్ దే అధికారం.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 15 పార్లమెంట్ స్థానాలు గెలిస్తేనే మనం ఫైనల్స్ గెలిచినట్టు. అప్పటి వరకు ఎవరూ విశ్రమించొద్దు..

నిన్న మొన్న కార్యకర్తలపై దాడులు చేసే ప్రయత్నం చేస్తున్నారు. మా కార్యకర్తలు ఎవరి జోలికి పోరు.ఎవరైనా మా మంచి తనాన్ని చేతకానితనంగా తీసుకుంటే వీపు చింతపండే.మహేష్ గౌడ్ సౌమ్యుడు అనుకోవద్దు. నేను ఆయన వెనకాలే ఉన్నా. రాబోయే మూడు నాలుగు నెలల్లో బీసీ కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తాం. కార్యకర్తలను గెలిపించాల్సిన బాధ్యత మా నాయకులపై ఉంది.. మీ ఎన్నికలకు మా ఎన్నికల కంటే ఎక్కువ కష్టపడతాం.



భవానికాలనిలో విఘ్నేశ్వరుడి పూజల్లో కాలనీవాసులు



లడ్డు తెలుగు పాటలు ప్రవేశం చేసుకొని నెత్తిన పెట్టు కున్న శ్యాం కుమార్ రెడ్డి దంపతులు

# బండ్లగూడ భవాని కాలనీలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

## భక్తిశ్రద్ధలతో పూజలు కొనసాగిస్తున్న కాలనీ సభ్యులు

### 5 లక్షల 50 వేలకు లడ్డు కైవసం చేసుకున్న కాలనీవాసి శ్యాం కుమార్ రెడ్డి

**బండ్లగూడ, సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం):** బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భవాని కాలనీలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన విఘ్నేశ్వరుడి ప్రతిమకు నవరాత్రి కార్యక్రమాలు కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. కాలనీలో ఉన్న ప్రతి ఒక్కరు సమిష్టిగా పూజలు నిర్వహిస్తూ విగ్నేశ్వరుడి ఆశీస్సులు తీసుకుంటున్నారు. రోజుకు ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అన్నదాన కార్యక్రమాలు కొనసాగిస్తూ భక్తిశ్రద్ధలతో నిర్వహించటం స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోక్, ఉపాధ్యక్షులు శైలజ జ్ఞానేష్, ప్రధాన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి నగేష్ రెడ్డి, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రజాకార్లందరూ ముస్లింలే..కానీ ముస్లింలందరూ రజాకార్లు కారు

**(మొదటి పేజీ తరువాయి)**

మాదిరిగా అధికారికంగా విమోచన ఉత్సవాలను నిర్వహించాలి. నిజానికి 1948 సెప్టెంబరు 17 నాటికి ప్రజాపాలన లేదు. పోలీసు చర్య తరువాత, హైదరాబాదు సంస్థానం విమోచన పొందింది, భారతదేశంలో విలీనం అయింది. 1952లో బూర్గుల రామకృష్ణా రావు ఎన్నికలలో గెలిచి ముఖ్యమంత్రి అయినాకనే ప్రజాపాలన మొదలయింది. అయితే, తెలంగాణ విమోచనం కోసం జరిగిన పోరాటాలను తక్కువ చేసి చూపించి, పోటాపోటీగా ఒకదానికొకటి ప్రజ లను మాయచేసేలా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు వక్రభాష్యం చెబుతున్నాయి. ఎంఐఎం పార్టీ భయపడి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ విమోచనంలో జరిగిన పోరాటాన్ని తక్కువచేసి చూపిస్తున్నాయి. రజాకార్ల అందరూ ముస్లింలే.. కాని, ముస్లిం లందరూ రజాకార్లు కారు. ఇది గుర్తించుకోవాలి. సెప్టెంబరు 17ను ముమ్మాటికీ తెలంగాణ విమోచన దినమే.. కానీ, ప్రజాపాలన పేరుతో ప్రజలను మాయచేయొద్దు.

నిరంకుశ నిజాం పాలనలో హిందూ మహిళలపై వివస్త్రలు చేసి బతుకమ్మ ఆడిన దుర్మార్గ చరిత్ర గుర్తుంచు కోవాలి. హిందు వులను ఊచకోత కోశారు. రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన ప్రజాపోరాటాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ తప్పుదోవ పట్టించి, మరో సారి మోసం చేయడం సరికాదు. కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు సెప్టెంబరు 17ను విమోచన దినోత్సవంగా నిర్వహించినట్లుగానే, తెలంగాణ లోనూ రాష్ట్ర ప్రభుత్వం విమోచన దినోత్సవంగా నిర్వహిం చాలి. హైదరాబాద్ సంస్థానానికి స్వాతంత్ర్యం సిద్ధించేలా కృషి చేసిన సర్దార్‌పటేల్‌కు నివాళులర్పించకపోవడం దౌర్భాగ్యం. దీన్ని విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి తగదు.

విమోచనం అంటే నిజాం నిరంకుశ వ్యతిరేక పోరాటం: రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్.ప్రకాష్ రెడ్డి కనుమరుగైన సెప్టెంబరు 17 విమోచన దినం చరిత్రను బిజెపి మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు మళ్లీ ప్రజలకు చరిత్ర గొప్ప తనాన్ని, ప్రాధాన్యతను తెలియజేసేలా చాటిచెప్పారు. సెప్టెం బరు 17 తెలంగాణ విమోచన దినోత్సవంపై ప్రతిపక్షంలో ఉన్నపుడు కేసీఆర్.. అధికారికంగా వేడుకలు జరపాలని డిమాండ్ చేసి, అధికారంలో వచ్చాక మాట మార్చారు.

తెలంగాణ రాష్ట్రంలో సెప్టెంబరు 17ను ప్రజాపాలన దినోత్సవంగా రేవంత్ రెడ్డి ప్రకటించారు. అయితే ఎలా ప్రజాపాలన దినోత్సవమో అర్ధరహితం. హైదరాబాద్ సంస్థానం విమోచనం అంటే నిజాం నిరంకుశ వ్యతిరేక పోరాటం. ప్రజాస్వామ్య పోరాటం, మెజారిటీ హిందువులపై చేసిన దమనకాండ చేసిన ఎంఐఎం పార్టీకి వ్యతిరేకంగా చేసిన ప్రజాపోరాటం. ఆగస్టు 8, 1947న వరంగల్‌లో త్రివర్ణ పతాకం ఎగుర వేసినందుకు మొగలయ్యను రజాకార్లు దాడిచేసి చంపేశారు. మహిళలపై అత్యాచారాలకు పాల్పడ్డారు. రజాకార్ల అకృత్యా లకు వ్యతిరేకంగా హైదరాబాద్ సంస్థాన ప్రజలు పోరాటాలు చేశారు. అన్ని వర్గాల ప్రజలు కలిసి చేసిన పోరాటంతో, ఆపరేషన్ పోలోతో సెప్టెంబరు 17, 1948న తెలంగాణకు అసలైన స్వాతంత్ర్యం లభించింది.



# కోళ్ల పందాల స్థావరాలపై పోలీసుల మెరుపు దాడులు

**పదిమందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు - 20 మంది పరార్**

**14 బైకులు 4 పందెం కోళ్ళు, 8 మొబైల్ ఫోన్లు , 13 నగదు స్వాధీనం**

**బిజినేపల్లి, సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం):** బిజినేపల్లి పందెం కోళ్ల స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు చేశారు. ఆదివారం బిజినపల్లి మండలంలోని మంగనూరు గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో సుమారు 30 మంది కోళ్ల పందాలు ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు సిఐ కనకయ్య ఆధ్వర్యంలో టీం ఏర్పాటు చేసి ఈ మెరుపు దాడులు నిర్వహించామని నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ....ఈ టీంలో బిజినపల్లి ఎస్సై నాగ శేఖర్ రెడ్డి, తిమ్మాజిపేట ఎస్సై నాగేందర్ రెడ్డి, 20 మంది కానిస్టేబుల్ తోని దాడులు నిర్వహించామన్నారు.ఈ 30 మందిలో పది మందిని అదుపులోకి తీసుకొని రిమాండ్ పంపిస్తున్నట్లు పేర్కొన్నారు. మిగతా 20 మందిని విచారణ చేసి త్వరలో పట్టుకుంటామని వెల్లడించారు. ఈ పదిమంది నుంచి 14 బైకులు, 4 పందెం కోళ్ళు. 8 మొబైల్ ఫోన్స్, 13 వేల నగదు, స్వాధీనం చేసుకున్నట్లు డి.ఎస్.పి తెలిపారు. చేగుంట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఈ కోడిపందెం ఆర్గనైజ్ చేస్తున్నట్లు గుర్తించామన్నారు. పేకాట,కోళ్ల పందెం ఆడుతున్నట్లు నీ వద్ద సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని జిల్లా ప్రజలకు సూచించారు.

# బుద్వేల్‌లో వినాయకుల లడ్డూలకు బలే డిమాండ్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్15(నమస్తే ఉదయం):** బుద్వేల్ రజక సంఘం ఓంకార్ భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని లడ్డును బన్సీలాల్ నగర్‌కు చెందిన యాదయ్య 1,30,000కు వేలంపాటలో సొంతం చేసుకున్నారు. శ్రీ శివ సాయి కాలనీలో ఏర్పాటుచేసిన



బుద్వేల్ శ్రీ శివ సాయి కాలనీకి చెందిన వినాయకుని లడ్డును రూ.26,100లకు వేలం పాటలో తీసుకున్న కాలనీ అధ్యక్షుడు ఎం.గోపాల్ రెడ్డి

వినాయకుని లడ్డూను కాలనీ అధ్యక్షుడు ఎం.గోపాల్ రెడ్డి 26,100కు వేలం పాటలో తీసుకున్నారు. రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్ డిపోలో ఏర్పాటుచేసిన వినాయకుని లడ్డును రూ. 35 వేలకు కంట్రోలర్‌గా పనిచేస్తున్న సి.ఆనంతయ్య, అరుణ దంపతులు వేలంపాటలో తీసుకున్నారు.

# ఆదర్శ కాలనీలో ఘనంగా వినాయకుడి పూజలు

**ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం**

**శంషాబాద్,సెప్టెంబర్ 15( నమస్తే ఉదయం):** శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని ఆదర్శ కాలనీ లో ప్రతిష్టించిన వినాయకుడి విగ్రహం వద్ద ప్రతిరోజు వైభవంగా పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పూజా కార్యక్రమాలతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తు



న్నారు. ఆదివారం ప్రత్యేక పూజ కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు పాల్గొని అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవ కమిటీ నిర్వాహకుడు చదువుల రామస్వామి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కమిటీ సభ్యులు చదువుల రామస్వామి. నర్సింహా రెడ్డి. మోహన్. దిలీప్. శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి

**రాజేంద్రనగర్, సెప్టెంబర్15(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ పీడీపీ చౌరస్తా నుంచి ఆరాంఘర్ చౌరస్తాకు బైక్ పై వెళ్తున్న ఓ వ్యక్తిని బొలెరో వాహనం ఆదివారం ఉదయం పిల్లర్ నెంబర్ 266 వద్ద ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న హసన్ నగర్ కు చెందిన మోసిన్ అనే యువకుడు అక్కడి కక్కడే దుర్మరణం చెందాడు. వెనకాల కూర్చున్న మరో యువకుడు గాయపడ్డాడు. కేసు నమోదు చేసుకున్న అత్తాపూర్ పోలీసులు బొలెరో వాహనం కేఏ 34 సి 9665ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మోసీన్

# నియోజకవర్గానికి లక్ష సభ్యత్వ నమోదు చేపట్టాలి

**గద్వాల జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం కన్వీనర్ డికె.స్నిగ్ధా రెడ్డి**

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం):** నియోజకవర్గానికి లక్ష సభ్యత్వ నమోదు చేపట్టాలని గద్వాల జిల్లా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం కన్వీనర్ డికె. స్నిగ్ధా రెడ్డి అన్నారు. ఆదివారం గద్వాల పట్టణం లోని డికె. బంగ్లా లో సభ్యత నమోదు కార్యక్రమం లో భాగంగా మండల మండలం అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, మోర్చాల నాయకుల సమావేశం సభ్యత్వ కో కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం కన్వీనర్ డికె. స్నిగ్ధా రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా డికె. స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూ...

దేశంలో భారతీయ జనతా పార్టీకి చాలా ఆదరణ పొందుతున్నది దేశంలో పార్టీకి స్వచ్ఛందంగా సభ్యత్వం తీసుకోవడానికి ప్రజలు ముందుకు వస్తున్నారన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని ప్రజాదరణ బిజెపి పార్టీకి ఉందన్నారు. పార్టీకి ఉన్నది. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎలాంటి అవినీతి లేకుండా దేశంలో అందరికీ సంక్షేమ పథకాలు చివరి వ్యక్తికి కూడా అందిస్తున్న వ్యక్తి నరేంద్ర మోడీ అని గుర్తు చేశారు. భారతీయ జనతా పార్టీకి మంచి ఆదరణ ఉన్నది మిగతా పార్టీలు మొదటనే కుటుంబం, కుటుంబ వారసులు తర్వాతనే ఏదైనా అనే ధోరణిలో ప్రజల్లోకి వెళ్తున్నారు. అది కేవలం వారి కుటుంబాలకు మాత్రమే లబ్ధి చేరేలా పాలన సాగిస్తున్నారు భారతీయ జనతా పార్టీకి చాలా చురుకుగా సభ్యత్వ నమోదు



పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతున్న స్నిగ్ధా రెడ్డి

కార్యక్రమం ప్రజలు తీసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ 8800002024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వండి దేశం కోసం దేశ భద్రత కోసం ధర్మం కోసం భారతీయ జనతా పార్టీ కుటుంబంలో సభ్యులుగా చేరండ న్నారు. భవిష్యత్తులో ప్రతి కార్యకర్తను ఒక నాయకుడిగా ఒక లీడర్‌గా చేసే పార్టీ దేశంలో ఏదైనా ఉందంటే అది భారతీయ జనతా పార్టీకే సాధ్యం అన్నారు. దేశంలో ముచ్చటగా మూడోసారి ఎలాంటి అవినీతి లేకుండా దేశ ప్రగతి, అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న పార్టీ బిజెపి పార్టీ ప్రతి కార్యకర్త ప్రతి గ్రామంలో ఒక బూతులో 200 మంది సభ్యులను చేర్పించాలన్నారు. ప్రతి నాయకుడు దేశం కోసం మన వంతుగా సేవా కార్యక్రమం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేవా దాస్, కౌన్సిలర్ త్యాగరాజు, బిజెపి సీనియర్ నాయకులు రజక నరసింహ,కృష్ణం రాజు,మండల అధ్యక్షులు పాల్వాయి రాముడు, రాజేష్ అయ్యా హానిమి రెడ్డి, మరియు వివిధ మోర్చాలు శక్తి కేంద్ర ఇంచార్జ్ లు తదితరులు హాజరయ్యారు..

# సామాన్యులకు సిబిఐ నుండి ఫోన్లు.. ఆందోళనలో జనం...

**మక్తల్, సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం):** మీ వాళ్ళు ఆపదలో ఉన్నారు పోలీస్ కస్టడీలో ఉన్నారు మాదకద్రవ్యాల్లో పట్టుబడ్డారు, కిడ్నాప్ గ్యాంగ్‌లో ఉన్నారు, గ్యాంగ్ రేప్‌లో కేసు నమోదు అయింది, ఎంక్వయిరీ జరుగుతుంది అంటు గత వారం రోజులుగా పోన్లు వస్తున్నాయి దీంతో వారి మాటలను నమ్మే లక్షల రూపాయలు పోగొట్టి కున్న వాళ్ళు కేసులు ఉండగా మరికొందరు భయపడిన సంఘటనలు ఉండగా మరికొందరు తెలివిగా వాళ్లని బోల్తా కొట్టించిన సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి,మక్తల్ పరిసరాల గ్రామాల్లో పట్టణంల్లో గత కొన్ని రోజుల్లో నుండి సిబిఐ పేరుతో ఉన్నత అధికార్ల డి పి ఫోన్లు వస్తున్నాయి. ఉన్నత స్థాయి అధికార్ల నుండి ఫోన్లు రావడం ఏంటి అని కోంత మంది పరేషాన్లో ఉన్నారు. పరిజ్ఞానం లేనివారు సిబిఐ అనగానే భయపడుతున్నారు, మరికోందరు సైబర్ గాళ్ళనే బోల్తాకోట్టించి వారినే నోరుమూహి స్తున్నారు. పోలీసులు అందుబాటులో ఉన్నవారిని అలర్ట్ చేయడం. ఇలా వచ్చిన నంబరు ఎక్కడ నుండి వచ్చిందని గూగుల్ లో సెర్చ్ చేస్తే




పాకిస్తాన్. ఆఫ్రికా దేశాల పేరైలు వస్తున్నట్టుగా గూగుల్లో చూపిస్తుంది.

నీ కూతురు త్రిబుల్ రైడింగ్‌లో పట్టుబడింది కేసు బుక్కౌవుతుంది. ఓ కిరాణం దుకాణం యజమానికి. నీ కొడుకు మాదక ద్రవాళ్ళు పట్టుపడ్డాడని ఓ ట్రైలర్కు నీ పేరున విదేశాలకు మానక ద్రవ్యాలు పార్సల్ అయ్యేవి అవి పట్టుబడ్డాయని యువకులకు. మీకు రుణమాఫీతో కోటి రూపాయల వ్యాపారం లోన్ ఉందని అది డిఫాల్ట్ ఏంది నీపై దాడి చేయడానికి సిబిఐ వాళ్ళు వస్తున్నారని. ఇలా సిబిఐ అంటూ గత వారం రోజుల నుండిగా మక్తల్ పట్టణంలో ఫోన్లు వస్తున్నాయి.మక్తల్ పట్టణానికి నాల్గు కిలోమీటర్ల దూరంలో ఒక పల్లెటూరు చెందిన బిటెక్ చదివిన యువకునికి ఇలాగే ఫోన్లు రాగా తన కెరియర్ దెబ్బతింటుందని దాదాపు రెండు లక్షల రూపాయలు వారు చెప్పిన అకౌంట్కు ట్రాన్స్ఫర్ చేసి తీరా విషయం తేలుసుకుని మోసపోయాన సంఘటన వేలుగులోకి వచ్చాయి. ఇంకా వెలుగులోని సంఘటనలు చాలా ఉన్నాయని సైబర్ నేరాలపై ప్రజలు మోసపోతున్నామని జనం చర్చించు కుంటున్నారు, దీనిపై పోలీసులు ఎలా చర్యలు తీసుకుంటారో అని వేచి చూస్తున్నారు

# వక్ఫ్ సవరణలపై తప్పుడు ప్రచారం మానుకోవాలి

**- ఎంపీ డీకే అరుణ**

**కొత్తకోట, సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం):** వక్ఫ్ సవరణలపై తప్పుడు ప్రచారం మానుకోవాలని బీజేపీ మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికే అరుణ హితవు పలికారు. ఆదివారం కొత్తకోటలో ని మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీకే అరుణ మాట్లాడుతూ... నిరుపేద ముస్లిం లకు న్యాయం చేసేందుకే వక్ఫ్ బోర్డులో సవరణలు చేయ డానికి కేంద్రం పూనుకున్నదని,వక్ఫ్ బోర్డు భూ భాధితులు, అన్నివర్గాల అభిప్రాయాలూ తెలుసుకునేందుకే జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటయింది ఆమె తెలిపారు.

దేశంలోని అన్ని వర్గాల జాయింట్ పార్లమెంట్ కమిటీ అన్ని వర్గాల వాదనలు వింటోందని, ఇక్కడి నుంచి కూడ మీ అభిప్రాయాలను జేపీసీకి తెలపవచ్చన్నారు.అలాంటి వారికోసం జేపీసీ కోసం ప్రత్యేకంగా ఈమెయిల్ క్రియేట్ చేసిందని దాని ద్వారా కూడా మీ అభిప్రాయాలు చెప్పొచ్చన్నారు.

ఈ నెలాఖరున తెలంగాణకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ వస్తుందని, మీరు పంపే రిప్రెసెంటేషన్ లోని సమస్య తీవ్రతను బట్టి జేపీసీ మీ అభిప్రాయాలూ తెలుసుకుంటుందని ఆమె తెలిపారు.వక్ఫ్ బోర్డు సవరణల పై కొందరు ముస్లిం ల భూములు లాక్కుంటారు, కబ్రస్థాన్ లు లాక్కుంటారు అని



మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రావుల రవీంద్రనాథ్ రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

తప్పుడు ప్రచారాలు చేస్తున్నారనీ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

ఇలాంటి ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని,వక్ఫ్ బోర్డు ఏర్పాటు ఉద్దేశం క్షేత్ర స్థాయిలో నేరవేరడం లేదన్నారు.బిజెపిని మతతత్వ పార్టీగా ముద్ర వేసి కొందరు లబ్ది పొందాలని చూస్తున్నారని, అలాంటి వారి కుయుక్తులు నడవవు అన్నారు.

వక్ఫ్ భూ బాధితుల్లో ముస్లింలు, హిందువులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఉన్నారని ఆమె తెలిపారు.

ఇప్పుడున్న వక్ఫ్ చట్టం ద్వారా ఏ ఒక్క నిరుపేద ముస్లిం లకు లాభం జరగడం లేదని అందుకోసమే కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణల కోసం బిల్లు తెస్తున్నదని వివరించారు.

ఈ సమావేశంలో బీజేపీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కొమ్ముభరత్ భూషణ్,కాన్సిలర్ నారాయణమ్మ వెంకట్ రెడ్డి, నాయకులు రాజవర్ధన్ రెడ్డి,దాబా శ్రీనివాస్ రెడ్డి,కోటీశ్వర్ రెడ్డి,మాధవరెడ్డి, డాక్టర్ హరిన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,బాలు, బాలస్వామి, రాఘవేంద్రగౌడ్, కొమ్ము సురేష్,తదితరులు పాల్గొన్నారు.



మీటింగ్ హాల్ షెడ్యూల్ ప్రారంభిస్తున్న సంస్థ, ప్రతినిధులు, పాఠశాల ఆవరణలో నిర్మించిన టాయిలెట్స్‌ను ప్రారంభిస్తున్న సంస్థ ప్రతినిధులు

# ప్రభుత్వ పాఠశాలకు రోటరీ క్లబ్, మానవియా డెవలప్‌మెంట్ ఫౌండేషన్ & ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తోడ్పాటు

**పాఠశాలలో టాయిలెట్, వాటర్ సంపుల నిర్మాణానికి 10 లక్షల అందజేత**


**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు రోటరీ క్లబ్ కృషి( రాజేంద్రనగర్), మానవియా డెవలప్మెంట్ ఫౌండేషన్ & ఫైనాన్స ప్రైవేట్ లిమిటెడ్( హైదరాబాద్ ), రోటరీ క్లబ్ (హైదరాబాద్ డెక్కన్) లు సంయుక్తంగా 10 లక్షల వ్యయం తో పాఠశాల లో బాలికలకు , బాలురకు విడివిడిగా 9 మరుగు దొడ్డలను (9), వాటర్ సంప్ (10వేల లీటలు), అసెంబ్లీ షెడ్ , 2000 లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించి మేనేజింగ్ డైరెక్టర్ జి. గౌరీశంకర్ చేతుల మీదుగా పాఠశాల యాజమాన్యానికి అందించారు. ఈ సందర్భంగా గౌరీ శంకర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థు లకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్. రామ్ ప్రసాద్, డి. జీ, కె.శ్రీనివాస బాబు , అధ్యక్షులు, ఆర్ జగదీశ్వర్( సెక్రటరీ) జస్పి రోటరీ క్లబ్ డెక్కన్ ప్రిడెంట్, ఇతర రోటోరియన్లు,హెడ్‌మాస్టర్, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అధ్యా పకులు పాఠశాల హెడ్ మాస్టర్ , వరి యాజమాన్యం ఎంతో సంతోషాన్ని కలిగించదని చెప్తూ రాబోవు రోజుల్లో మరిన్ని వసతులైన గ్రిల్స్, దృశ్యశ్రావణ సామాగ్రిని బహుకరించాలని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కోరారు.



నిమజ్జనానికి సిద్ధమైన ఎస్ జి ఆర్ టవర్స్ గణనాథుడు


## గంగమ్మ ఒడిలోకి ఎస్ జి ఆర్ టవర్స్‌లో నెలకొల్పిన గణనాథుడు

దిల్‌సుఖ్ నగర్, సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం):
దిల్‌సుఖ్‌నగర్ కమలానగర్‌లో గల ఎస్‌జి ఆర్ టవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి ప్రతిమను గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఆర్ టవర్స్ అధ్యక్షులు రవిచారి, కార్యదర్శి సందీప్, కోశాధికారి నరేష్, సభ్యులు రామచంద్ర రావు, పద్మనాభం, అనిల్ కుమార్, దయానంద్, రాజేష్, శ్రీనివాస్, సత్యనారాయణ, విశ్వనాథ్, మల్లా రెడ్డి ఉమాసుందరి, హరిత, పద్మా, శ్రీ పదమ, లలిత, సుప్రియ, మేఘ, సరళ, సురేఖ, సాధన శ్రీజ,రిషిత, నవ్య, అభిరామ్ తేజ్, శ్రేష్ట, ఆరాధ్య , ద్విత తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే జిఎంఆర్ తండ్రి స్వర్గీయ కృష్ణారెడ్డికి నివాళులర్పించిన కొత్తకోట మండల కాంగ్రెస్ నాయకులు

కొత్తకోట, సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం):
దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు గవినోళ్ల మధుసూదన్ రెడ్డి తండ్రి స్వర్గీయ కృష్ణారెడ్డి దశదిన కార్యక్రమం ఎమ్మెల్యే జిఎంఆర్ స్వగ్రామం ధమాగ్నాపూర్ లో ఆదివారం జరిగింది. స్వర్గీయ కృష్ణారెడ్డి చిత్రపటానికి కొత్తకోట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్పాంజలి ఘటించి ఎమ్మెల్యే జిఎంఆర్ కు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఎమ్మెల్యే జిఎంఆర్ కు ప్రగాఢ



సంతాపం తెలిపిన వారిలో వనపర్తి రోడ్ మాజీ మార్కెట్ చైర్మన్ శాఖ బాల నారాయణ, మాజీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి ,కానాయపల్లె కరుణాకర్ రెడ్డి ,విష్ణువర్ధన్ రెడ్డి, యాదయ్య సాగర్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ డిపోలో నెలకొల్పిన విగ్నేశ్వరుడి వద్ద లడ్డు కైవసం చేసుకున్న కంట్రోలర్ అనంతయ్య

## ఆర్టీసీ డిపోలో విఘ్నేశ్వరుడి లడ్డూ 35వేలకు కైవసం చేసుకున్న కంట్రోలర్ అనంతయ్య

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం):
రాజేంద్రనగర్ డిపోలో నెలకొల్పిన విఘ్నేశ్వరుడి ప్రతిమ వద్ద ఆదివారం నిర్వహించిన లడ్డు వేలం పాటలో డిపోలో కంట్రోలర్ గా పనిచేస్తున్న సి అనంతయ్య 35వేలకు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిపో అధికారులు, సిబ్బంది, అనంతయ్య సతీమని అరుణ దంపతులకు ఆ వినాయకుని కరుణ కటాక్షములు ఎల్లవేళలా వుండాలని కోరుకుంటున్నాము.

## గణనాథుని వద్ద వేలంపాటలో లడ్డు కైవసం చేసుకున్న నల్లింగ్ జగదీశ్వర్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన ఏర్పాటు చేసిన వినాయకుని మహా ప్రసాదం లడ్డూను వేలంపాట నిర్వహించారు. ఈ లడ్డును నల్లింగ్ జగదీశ్వర్ 1.43.000వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. లడ్డు కైవసం చేసుకున్న జగదీశ్వర్ ను శాలువాతో అసోసియేషన్ ప్రతినిధులు సన్మానించారు.







మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డిని ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకుంటున్న మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి నాగంను కౌగిలించుకుంటున్న మాజీ మంత్రి కేటీఆర్

## మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డిని పరామర్శించిన కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం):
బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగం జనార్ధన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ఆర్ పరామర్శించారు. కొద్ది రోజులుగా ఆరోగ్య సమస్యలతో బాధపడిన ఆయన చికిత్స అనంతరం కోలుకున్నారు.

విషయం తెలుసు కున్న ఈ మంత్రి కేటీఆర్ గచ్చిబౌలిలోని నాగం జనార్ధన్ రెడ్డి నివాసానికి చేరుకొని నాగంను పరామర్శించి,ఆయన ఆరోగ్యం గురించి వాకబు చేశారు.

కేటీఆర్ వెంట పలువురు పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు. మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డిని పరామర్శించిన వారిలో మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, గువ్వల బాలరాజ్, బీగాల గణేష్ గుప్తా,తదితరులు పాల్గొన్నారు.



గగన్ పహాడ్‌లో విగ్నేశ్వరుడి పూజలు చేస్తున్న తోకల శ్రీనివాస్ రెడ్డి



బాబుల్ రెడ్డి నగర్ నెలకొల్పిన గణనాథునికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి: ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి

### భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవి: కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి

### గణేశుడి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి: వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం):
విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరుకున్నారు. ఆదివారం రాజేంద్రనగర్ నియోజక వర్గంలోని మణికొండ మున్సిపల్ పరిధిలో నెలకొల్పిన గణనాథుడికి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, మణికొండ మునిసిపల్ వైస్ చైర్మన్ కొండకర్ల నరేందర్ రెడ్డి లతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాజేంద్ర నగర్ నియోజక వర్గ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని గగన్ పహాడ్ శ్రీ శివ గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడికి కార్పొరేటర్ తో కల శ్రీనివాస్ రెడ్డి భోజన నిర్వహించారు. గగన్ పహాడ్ కు చెందిన సీనియర్ బిజెపి నాయకులు శీలం తిరుపతిరెడ్డి, శివారెడ్డి,అనంతరం నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో వినాయక మండపాలను సందర్శించి "గణేష్ నవరాత్రి ఉత్సవాలలో రాజేంద్ర నగర్ నియోజక వర్గ కంటెస్టెడ్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణికొండ మున్సిపాలిటీలో నెలకొల్పిన విఘ్నేశ్వరుడికి ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కొండకళ్ళ నరేందర్ రెడ్డిలతో కలిసి పూజలు ఈ సందర్భంగా ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల సుఖసంతోషాలతో దీవించాలని ఆకాంక్షించారు.

కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ప్రపంచంలో భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో



మణికొండ మున్సిపాలిటీలో విఘ్నేశ్వరుడి పూజలో ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ కొండకల్ల నరేందర్ రెడ్డి

గొప్ప వని మన సాంప్రదాయాలను భావితరాలకు తెలియ జేసే విధంగా ఉత్సవాలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని మతాల సారాంశం ఒక్కటేనన్నారు.

ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామివారి చల్లని ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరు జీవితాంతం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని విగ్నేశ్వరుని కోరుకున్నారు.

విఘ్నేశ్వరుడి చల్లని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.


## ఉన్నత చదువులతోనే అసమానతలు తొలగుతాయి

**- జె.ఎస్.ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు సతీష్ రాజు**

### అట్టడుగు వర్గాలు పిల్లలను బాగా చదివించాలి

### లండన్ వెళ్తున్న షైనీ ప్రణీతకి ఘన సన్మానం

కొత్తకోట, సెప్టెంబర్ 15(నమస్తే ఉదయం):
కొత్తకోట పట్టణంలోని 14వ వార్డుకు చెందిన బి.నిక్సన్-చంద్రకళ దంపతుల కుమార్తె బొబ్బిలి షైనీ ఉన్నత చదువుల నిమిత్తం ఈనెల 20వ తేదీన లండన్ వెళ్తున్నందున జే.ఎస్.ఆర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో షైనీ,తల్లిదండ్రులను అభినందిస్తూ అంబేద్కర్ చిత్రపటం అందించి శాలువాతో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జె.ఎస్.ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు సతీష్ రాజు,కర్ణ కుమార్, కాలనీ యువకులు సంపత్ కుమార్, రాజు, మంద ప్రశాంత్,నాగరాజు, శ్రీనివాసులు,రాజా, చల మయ్య, ప్రభాకర్,మేస్త్రి బాబు తదితరులు పాల్గొన్నారు.



ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళుతున్న ప్రణతికి సన్మానిస్తున్న స్థానికులు

**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733